నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

ములుగు

జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES



కృష్ణకాలనీలో ఎమ్మెల్యే గండ్రకు పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- మున్సిపాలిటీలోని 5, 6వ వార్డు ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటేస్తామనడం ఆనందంగా ఉంది
- యాదవ కాలనీ, కృష్ణకాలనీ ప్రజలకు 560కి పైగా ఇండ్ల పట్టాలిప్పించిన
- పని చేసి ఓటు అడుగుతున్న.. ఆశీర్వదించండి
- కాంగ్రెస్ పాలనలో ఇంటింటికీ ఇన్వర్టర్లు, ప్రతి షాపుతో జనరేటర్లు ఉండేవి
- బీఆర్ఎస్ పాలనలో 24 గంటలు కరెంటు ఇస్తున్నం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

12లో



గోవిందరావుపేట మండలం రంగాపూర్‌లో మాట్లాడుతున్న ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

# ములుగులో ఐటీ కంపెనీ ఏర్పాటుకు కృషి చేస్తా

- యువత, మహిళలకు ఉపాధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు
- 20 ఏండ్లుగా నియోజకవర్గంలో సీతక్క చేసిందేమీ లేదు
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

12లో



గోవిందరావుపేట మండలం గాంధీనగర్‌లో నిర్వహించిన ప్రచారానికి తరలివస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

# నేడు పరకాలకు సీఎం కేసీఆర్



- లక్ష మందితో భారీ సభ
- సిద్ధమైన హెలీప్యాడ్
- వేగంగా సాగుతున్న సభా ప్రాంగణ నిర్మాణ పనులు
- ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

2

# ప్రచార హోరు

## గ్రామాల్లో బీఆర్ఎస్‌కు నీరాజనం

- అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- పదేండ్ల ప్రగతి, మ్యానిఫెస్టోను వివరిస్తున్న నేతలు
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు..
- భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర విస్తృత పర్యటన
- ములుగులో గడప గడపను తడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి

లోపలి పేజీల్లో

ఎన్నికలు సమీపిస్తున్నందున బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. అభ్యర్థులు రోడ్‌షోలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఏ ఊరికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. పదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, ప్రస్తుత మ్యానిఫెస్టోను వివరిస్తూ తమను ఆశీర్వదించాలని వేడుకుంటున్నారు. ముఖ్యంగా సన్నబియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్, పేదింటి మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.15 లక్షల పరిమితితో ఆరోగ్యశ్రీ, రూ.5 లక్షల కేసీఆర్ బీమా వంటి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్తున్నారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి మున్సిపల్ పరిధిలోని యాదవ కాలనీ, కృష్ణ కాలనీ, కేటీకే-8వ గని, కేటీకే ఓసీ-3, గణపురంలో ప్రచారం చేశారు. ప్రజలు, కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గోవిందరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 16*

# నన్ను గెలిపించండి సమస్యలు పరిష్కరిస్తా

- రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు
- చర్ల మండలంలో విస్తృత ప్రచారం

12



వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు